# చెరకు వింటి వేలుపు

చెరుకు విల్లు  చేతను దాల్చి

విరి శరముల వీలుగా దూసి

మోహావేశాల మురిపించి

మై మరపించు మేటి విలుకాడు

పద్మనాభ  సుతుడు  ప్రణయాల

పండించు రతీ వల్లభుడు.

దేవ గంధర్వ వినతిని

సుమ శరముల నాటి

పరమేశు మదిని మరుల

ఝురులు కురిపించిన మన్మధుడు

ఫాలలోచను ప్రజ్వలిత

క్రోధాగ్నికి  రగిలి భస్మమై

పత్ని రతీదేవి శోకతప్త వేడికోలు

మాత పార్వతి విన్నపాలు

పరమేశు కరుణను

రూపమందిన రతీమన్మధుడు|| చెరకు ||

వాసుదేవుని తపో దీక్షను

నీలకంఠుడు మెచ్చి ఇచ్చిన

వర ప్రసాదమై శ్రీ కృష్ణ ,రుక్మిణీ సతి ల

ప్రియ పుత్రుడై ప్రభవిల్లిన ప్రద్యుమ్నుడు

చెరకు వింటి వేలుపు మన్మధుడు|| చెరుకు||

- కామేశ్వరి భమిడిపాటి